Regd. No.
H. NB. 18
సంపుటి: 56
సంచిక: 46

జమీన్ రైతు

15-11-85
శుక్రవారం
10 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

సమస్యల వలయంలో ఎన్. టి. ఆర్.

రాష్ట్రం ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలవల్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అనుసరిస్తున్న విధివిధానాలవల్ల, రాష్ట్ర రాజకీయాలలోనే గాక పరిపాలనలో కూడా ఒకరకమైన స్తబ్ధత నెలకొనివుంది. సెక్రటేరియట్ లోనే కాదు, మంత్రుల ఇళ్ళ దగ్గర కూడా, ఎమ్మెల్యేల కార్యకర్తల సందడి ఎటువంటి సంతడి, సంకటం లేదు. కొందరు మంత్రులు అసలు సెక్రటేరియట్ కు రావడమే మానుకున్నారు. అధికారులు అలక్ష్యం చూపుతున్న, మంత్రులకు విలువ ఇవ్వడంలేదన్న ఆరోపణ సర్వత్రా వ్యాపిస్తోంది. చిన్నచిన్న బదిలీలు చేయాలన్నా మంత్రులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేదన్న విషయం జగమెరిగిన రహస్యం.

తెలంగాణా, రాయలసీమ జిల్లాలన్నీ తీవ్రమైన కరువుకి గురైవున్నాయి. అనంతపురంలో ఆకలి చావులు కూడా సంభవిస్తున్నట్లు కేంద్ర బృందం దృష్టికి వచ్చింది. ప్రజలు వలసపోతు వెళ్ళుతున్నారు. గ్రామాలకు గ్రామాలే ఖాళీ చేసి బెంగుళూరు, మద్రాసు వంటి నగరాలకు తరలిపోతున్నారు. వీరి దయనీయమైన స్థితిగురించి నిత్యం పత్రికలలో కథలుకథలుగా వార్తలొస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుకూడా వుండటం లేదు. కేంద్ర సాయంకోసం మెమొరాండం చూపటంలేదు. లాంఛనంగా కాస్తంత చేసింది, చేస్తున్నది కూడా.

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు, జాతీయాభివృద్ధి మండలిలో తెలుగులో మాట్లాడి గొప్ప అనిపించుకోవడానికి

తీవ్ర దుర్భిక్షం
నిధుల కొరత
'సీమ' ఆందోళన
అల్లుళ్ల అలక
అక్కినేని ఆగ్రహం
పత్రికల ప్రతికూలత

చూపిన ఉత్సుకత, కరువు పరిస్థితి పట్ల దీనిపట్ల చూపలేదు.

రాయలసీమ ఉద్యమ హెచ్చరిక ఇంకొక ప్రక్క కలవరపరుస్తున్నది. అన్యాయానికి అనవసరమైన నిర్లక్ష్యానికి గురౌతున్నామన్న భావన చెలరేగుతున్నప్పటికీ, ఇప్పుడు తెలివితేటలతో రాయలసీమ ఏ దారిగా మారబోతున్నదో వారు ఉద్రేకపూరితంగా చేస్తున్న ప్రసంగాలు ప్రతిబింబిస్తున్నాయి.

ఈ ఉద్యమాన్ని రాజకీయంగా ఎదుర్కొనడానికి ఎన్. టి. ఆర్. ప్రభుత్వోద్యోగులను మందిలించుకొని, వీరికలు లేవలని యత్నిస్తున్నారు. వారు అడిగిన కోర్కెలన్నీ ముందు వెనుక ఆలోచించకుండా తీరుస్తున్నారు. రాయలసీమలోని, సీమేతర ఉద్యోగులను బయట ప్రాంతాలకు తరలించాలన్న నిర్ణయం ప్రభుత్వ యంత్రాంగాన్నే నిర్వీర్యం చేస్తుంది. దానివల్ల ప్రాతిపదికేముంది అట్లా ఐతే కావలసివుంటది, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు మిగులు నిధులు ఇప్పుడు తెలుగుగంగకు వాడుకుంటున్నారు. వీటిని ఇక్కడనుంచి తరలిస్తే, ఇంకెక్కడా ఖాళీలేవు. కూర్చోబెట్టి జీతాలివ్వాలి.

ఇప్పటికే వేలాది సెక్రటేరియట్ ఉద్యోగులకు కోట్ల రూపాయలు ఉద్దిష్టాభివృద్ధికి ఇస్తున్నారు. తన వ్యక్తిగత ప్రతిష్ఠకోసం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం చేయడానికి కూడా సిద్ధపడుతున్నారు ఎన్. టి. ఆర్. పన్ను పాలసీపై అరచరాదని అయనది. వీటికి ఉద్యోగాలిస్తే ఎంత భారం ప్రజలపై పడదు.

అమ్మకం పన్ను, రిటైల్ వ్యాపారుల సమ్మెవల్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుని జీవితం దుర్భరమూ, దుస్సహమూ అవుతున్నది. తెలుగుగంగ పథకంవల్ల మద్రాసీయులలో సందేహాలు పొటమరిస్తున్నాయి. వాటి నివృత్తికి తీర్చలేకపోతున్నారు. మన దగ్గర డబ్బులేదు. కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో రాజకీయాలు ఎన్. టి. ఆర్. మొండిగా తిరస్కరించారు. దానితో కేంద్రం కూడా గమ్ముగుండిపోయింది. తమిళం ఎం. జి. ఆర్. తో సంప్రదిస్తే, కుదురైనవస్తాయి; ఎన్. టి. ఆర్. కు, అందుకు మూడునెలలనుంచి తీరికదొరకడంలేదట.

వీటన్నింటితో రాష్ట్ర పాలనాయంత్రాంగం సంక్షోభితమైపోయింది. ఇవిగాక ప్రక్క వ్యక్తిగత స్వయంకృతాపరాధమైన సమస్యల సుడిగుండంలో ముఖ్యమంత్రి కూరుకొనిపోతున్నారు. అనవసరంగా, అన్యాయంగా అక్కినేనితో తెగ్గొట్టారు. ఆ వివాదం ప్రభావం సినీమా ప్రపంచంలోనే కాక, రాజకీయ రంగంలో కూడా నూతన పరిణామాలకు దారితీస్తున్నది.

తన్నెంతటిదైనా ప్రజలు అందులో సాగించుకుంటూ అక్కినేనికి ఆదరిస్తుండటంతో అయిన్ను తెగ్గొట్టి, రాజకీయాలలో కి దింపడానికి కొందరు నాయకులు తీవ్రంగా యత్నిస్తున్నారు. అయితే నాగేశ్వరరావు అందుకు సిద్ధంగాలేరు. ఏదైనా కాపాడుకోవడానికే రాజకీయాలనే నిరసించడానికి అయన సిద్ధంగా లేదు; అయితే ఈ స్థలంవివాదం ముగియగానే ఎన్. టి. ఆర్. పై కలవేదికి పోరాటం ప్రయోగించినా ఆశ్చర్యంలేదు.

ప్రెస్సుతిల్లా లోకిని విల్లా నిపక్ష ముఖ్యమంత్రి మూర్ఖత్వం పెంచుకొని ఆయన వ్రాతలనకు వికటించి

—కొనసాగింపు 4వ పేజీలో



జవహర్ జన్మదినం

నెహ్రూపండితుండు నేడు పుట్టినరోజు
జవహర్లాలుగారి జన్మదినము
యిద్ది కోట్లధనము యెనలేనిభాగ్యమ్ము
జాతికెల్ల యిదొక పుణ్యదినము!

—శివారెడ్డి

తిప్పరాజు సత్రం సభలు- అపూర్వమైన గోడపత్రిక!

గూడూరు గిరిలీ పిరంకం ట్రంకు రోడ్డుగా అందరికి మంచి కాలక్షేపంగా వుండేది. గిరిలీ అంటే ఎవ్వరికి కోపం రాలేదు. అతను చేసిన పనంతే అంత ఒక విరమైన సంతోషం. హింక మూర్తిగా పిల్చేవారే, పాడుపెరే చేశారు గదా! "వుండమంటు వుంటారు మరు చేశారు" అప్పట్లు నిజమైన సత్యాగ్రహి ఎవరు, నటి ఎవరు అని తెల్సేగాదు.

కొంతమంది ట్రంకు రోడ్డుగా చేరి కాలక్షేపం ఆచరించ చేసేవాళ్లు. తెరెం శివరామకృష్ణరావు అందులో ఒకరు; ఒకరోజు పేమగాని, తంపాగా దుబ్బగారి ఆయన ట్రంకు రోడ్డులో వది మందిని వెంట్రుకోని, గాంధిమహాత్ముకీ జై, కాంగ్రెసువాళ్ళను హిందూ మహా సభ కోలాహలంది ఆయన విమర్శ. చేయని దినం వుండేదికాదు. పేరు పెద్దగా దుమ్ముగారి తయారై వచ్చేవాడు. ఇక మతిపూరు కోదండరామరెడ్డి అందరికి తెలిసిన పాపులర్ ఫిగర్ - అన్ని రకాల ఆటలు ఆయనకు ప్రవేశం లాగా వుండేది. అతి చతురంగా మాట్లాడేవాడు కాంట్రి ఆయన దుబ్బ తెల్లని దుబ్బ ఊగడు మనుగుడుస్తూ జనం మూగేవారు; ఆయనదరుకుండనిలేదా! గట్టుపల్లి అరి సేనయ్య అంటేమూడు వస్త్రాలు దుగాడం ఒకటే వుండేది, దాంట్లో కొంతమంది చేసేవాళ్లు చతుర్లో. పెండ్యాల సుబ్బయ్య అక్కడ కూర్చొని లోక్స్ కొట్టేవాడు, "కలుగూరుడి తిక్కవరపు రామిరెడ్డి గా(కా)రిలో విక్కలా మధుకా ని

నా నెల్లూరు
జ్ఞాపకాలు
◇ ◇ ◇
ప్రొఫెసర్
కండాడి శేషాద్రి

గుట్టా సుబ్బారామయ్య లోతున్నారని; ఆయన చెప్పింది ఇప్పటికి పాతవాటి జనం తెన కోని చెప్పుకోని నవ్వేరుం టారు. "క" ను "గ" గా పలకడం వ్యాకరణ సమ్మతం. గుట్టా సుబ్బారామయ్య కూర్చోదంకూడా అలాగే వుంటేది. ఆయన పుటికి, వారం ఒక విరంగా కృత్రిమంగా వుండే మాటలలో, కూర్చుటంగ; పారాకణం గా అన్ని సమితిలోకూడా అవిరంగానే వుంటేది. "పూర్వకాంపు రెడ్డి గారి అధ్యక్షతం జరిగే సమావేశంలో కథ వేం హాజరాల్చి రాజ్యాంగం వదిలి వుండిరి కాని నేటి రెడ్లు విగ్రము పెట్టుకొని గుట్టపు జట్టాలను అరిసే లతో నడుపుతున్నారు" అనేవారు చతురోక్తులు. నిజమే, ఎందుకంటే ముప్పైలలో పెద్ద పెద్ద రెడ్ల ఇండ్లలో గుట్టమంత్రు కొని, ఇంటి కోరేవాటిని పెంట ఇంటిలో పెట్టి దాము జహానకరాలతో ఇంటిలోనికి ఒకపాఠశాలగా వుండేది.

తిప్పరాజువారి సత్రం ఒకమహాసంస్థ. దాని చరిత్రలో ప్రత్యేకతవుంది. తిప్పరాజులో హైస్కూలుగా కని పెట్టు గాంధిమహాత్ముడు నెల్లూరికి వచ్చి ప్రసంగించినప్పటినుంచి దానికి గాంధిహాల్ (గాంధీ హాల్) అని పేరు వచ్చింది. కాని అహో! తిప్పరాజు సత్రమే శాశ్వతమైన నామధేయం. అనంతము, అగోరా, నెల్లూరు గుండెకాయ; ఆయువుపట్టు- రాజకీయంగా. తర్వాత తర్వాత టర్నామిట్టలోకాని, వి.ఆర్.కాలేజి గ్రౌండులోకాని ఎన్ని సభలు సమావేశాలు జరిగినా, అవి తిప్పరాజువారిసత్రం మీటింగుకు సమానం కావటంలేదు. చారిత్రాత్మకమైన మీటింగులు, గొప్ప మహామహుల్ని ఉపన్యాసాలు సత్యాగ్రహాలు, లాఠీ చార్జి ఎన్నో అక్కడే జరిగినవి, గాంధీ మహాత్ముడు, ప్రకాశంపంతులు, రంగా, కమ్యూనిస్టు నాయకులు, నట్టల కాంగ్రెసు, కమ్యూనిస్టు సభ- ఒకటా రెండా అక్కడ జరిగినవి. ఏమీకాదు రెడ్డిగారి ప్రేక్షకులు శ్రోతలు, విమర్శకులు. తిప్పరాజువారి సత్రం గోడమీద పర్వదా కుడుగంటి రాఘవరెడ్డి ఉపన్యాసం చేసేవారు. పిచ్చి రాఘవరెడ్డి అని ఆయనను పేరుపెట్టారు. ఎప్పుడూ అర్ధరు పేపి కాంగ్రెస్ ను దుయ్యబడుతూ మాట్లాడేవారు. రాష్ట్రానికికే అరుగు మీద ఎక్కి ఒక అరుపు "సోదరులారా" అని, రెడీగా సోదరులు గుమి గూడేవారు. సందర్భం గింధర్భం ఏది అక్కరలేదు రాఘవరెడ్డి మొదలు పెట్టగానే, ఇక అందరూ హైకీపాక్కు మీటింగ్‌లాగానే అందరు మాట్లాడేవారు, ప్రశ్నలవర్షం, రాఘవరెడ్డి సమాధానం, సత్రందగ్గర ఒకవినోదం, జోర్‌కొట్టడం.

కాంగ్రెస్ మీటింగ్ అవంగానే వెన్నెలకంటి రాఘవయ్య, బొమ్మా శేషురెడ్డి గంధవరపు హనుమారెడ్డి మన్నెపల్లి హనుమంతరావు ముత్తరాజు గోపాలరావు లేక అందరూ వచ్చి ఉపన్యాసాలు చేసేవారు. రాఘవరెడ్డి మాత్రం మాట్లాడవలసిందే, ఎవరు మాట్లాడిన లేకపోయినా.

అక్కడ బాల్లీవాలాకూడమాట్లాడేవారు, ఆయన అప్పుడే కమ్యూనిస్టు పార్టీ తరపున వచ్చి దాని మహాప్యాగతం పొందేది. అమోఘంగా మాట్లాడారు. అప్పుడు ఆయన కమ్యూనిస్టుపార్టీ పే వుండే వారు. 1942 లో శేషాద్రిప్రాయాలు వచ్చి పార్టీ వదలినవాళ్ళలో పోలీసాల్లో

-కొరవ 6 వ పేజిలో

పినాకిని తీరం

గ్రామోద్యోగ వ్యవస్థ

ఎప్పుడూ వివాదాస్పదమైందే!

యాభై ఏళ్ళ వాళ్లకు పైబడ్డ వాళ్లకు గుర్తుంటే ఏభై ఏళ్ల నాటి మంచి వసతి చెప్తే ఎంత సంతోషం కలుగుతుందో అంతకు మించిన ఆనందం కలుగుతుంటుంది యాభై ఏళ్ళనే ఎన్నో విషయాలు తెలిసిపోగలుగుతున్నారు అనిపిస్తుంది, ఇక వంద సంవత్సరాలనాటి విషయాలు పరిశోధిస్తుంటే ఇంకెంత వరకమానందంగా వుండాలో అనిపిస్తుంది.

"50 ఏళ్ళ క్రితం ఈ వారం" శీర్షిక మొదలుపెట్టాం అంటే ప్రారంభించాం; కాని అప్పుడు వాళ్ళే అనిపిస్తున్నది- మొదటగా ప్రారంభించవుండా ఎందుకు విడిపోతుంది నామా అని. తినంగా తినంగా వేము రుచి ఎక్కువటారు. పాతవం చికలోని విషయాలు చదవటం నాకు అవిధంగానే వున్నాయి.

ఆనాటం (8 పేజీ) ఇప్పటి పద్ధతి యాభై ఏళ్ళనాటి సంగతులు తెలును కొంటి. జమీందార్ల రైతుల రక్తం త్రాగారని విశ్వాసం; ఈ రకాల మీద కూడా వుండిపోయేంటి రాతులవి యార్ల పూడి పెంచలయ్య కలను వెంకటగిరి రాజాలు వుండియుండారని మొన్నటి దాకా వరకూ తెలియదు.

గ్రామోద్యోగ వ్యవస్థ అనేది కొత్తగా వివాదగ్రస్తం కాలేదు. యాభై ఏళ్ళ దేవాని రద్దుకు కావవలసిన విల్లు వచ్చేవరకు పెట్టే ప్రయత్నం జరగడం; దానికి విరుద్ధంగా ఆందోళన జరగటం పాతవంగ తేవని ఇప్పుడు తెలిసింది. అనాడు రామారావు వంటి దురుసు విద్యారం ప్రభుత్వాలు అధికారంలోలేరు; లేకుంటే ఈనాడు ఆ వ్యవస్థను రద్దు చేసిన విధంగా ఎప్పుడో రద్దు చేసుండేది కాదు. ఏమైతేనేమి గ్రామోద్యోగుల వ్యవస్థ పెగ దంగా యాభై ఏళ్ళ క్రిందట రామారావు గారు ఇంత పెద్ద పాటు కొనసాగుతూ వచ్చేది.

యాభై ఏళ్ళనాడు పెట్రోల్ గాలను ఒక్కరూపాయట; అంటే లీటరు అరపైసలు; అంటే ఇవాళ ఒక లీటరు ఖరీదుకు అనాడు కారు పెట్రోలు టాంకు దాదాపు నింపేసేవాళ్ళమూట; కాని అనాడు మనజిల్లాలో కార్లు వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఒకటో, రెండో అంతేగదా!

ఈనాడు రైల్లో స్లీపింగ్‌కోచ్ బుక్చేస్తే ఎంతహాయిగా అనుకొంటున్నాము; అనాడు విమానాల్లోనే హాయిగా తిరిగినాళ్ళు ఉండేవారని తెలియటం ఆశ్చర్యమేగదా! అప్పుడు ఇండియా-ఇంగ్లండు మధ్య ప్రయాణానికి మూడురోజులు పట్టేదట; ఇప్పుడు పాయంత్రానికి వెళ్ళి రావచ్చు ఒకసారి చుట్టిరావచ్చు.

ఇక రాజకీయాలంటే వేరు రకమే చేసేవారు, రంగు మార్చే అనరు రాజకీయాలు యాభై ఏళ్ళనాడుకూడా తక్కువేమీ వున్నట్టులేదు, రాజకీయాలలోని అవకాశవాదులు ఒకరే విన్నపాలో తప్ప ఇంకెందులోనూ లేదాలేదు.

'ఓల్డు ఈజ్ గోల్డ్' అంటారు, పాత సంగతులు చెప్పేగారు కాదు, అవకాశంతో సమానం.

శ్రీనివాసులు రెడ్డికి

కావలసింది పదవేనా?

మొన్న హైదరాబాదునుంచి వచ్చిన ఒక రాజకీయపత్రిక కథనం-రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కార్యక్రమాయన ఒకటితో వుండవలసిన ఇబ్బందులు కొట్టినట్టు చెప్పేగాక- అన్నము అవకాశం కల్పించలేము;

-కొరవ 6 వ పేజిలో

సంస్మరణ

శ్రీమతి పి. ఉమామహేశ్వరి

నీవు జీవించింది కొద్దికాలమే అయినా మా అందరిపైనా శాశ్వతమైన చెరగని ముద్ర వేశావు. నిన్ను మనసారా స్మరించుకుంటూ నీ స్మృతులను కలకాలం మా హృదయాలలో పదిలపర్చుకొని నిన్ను ఏనాటికి మరువలేని- నిన్ను పోగొట్టుకున్న ప్రతి ఒక్కరం.

జ. . . .

మరణం: 15-11-81

జమీన్‌రైతు

ప్రణాళికలు : ఫలితాలు

ఏడవ ప్రణాళిక ముసాయిదాను జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది. ప్రణాళిక పెట్టుబడి మొత్తం వివిధ రంగాలకు కేటాయించి చూస్తే గుండె దడదడలాడుతుంది! మూడు లక్షల ఇరవై రెండు వేల నూట నలభై కోట్ల రూపాయలు. దాదాపు గత ఆరు ప్రణాళికల మొత్తమంత అవుతుంది.

ప్రణాళిక విషయంలో పశ్చిమబెంగాల్, త్రిపుర మార్క్సిస్టు ముఖ్యమంత్రులిద్దరి అభిప్రాయాలు వేరుగా వున్నాయి. శ్రీ రామారావుగారు తమ్ము మాట్లాడితే పథకాలకు అందమైన ఆకర్షణీయమైన పేర్లు పెట్టకూడదని పరిపాలన అనువేసుకుంటామని కోరారు. మొత్తంమీద ముఖ్యమంత్రులందరూ రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ఏకాభిప్రాయంగా వెలిబుచ్చారు.

పేదరిక నిర్మూలనమే ప్రణాళిక మూలసిద్ధాంతంలో మార్పులేదని ప్రధాని రాజీవ్ స్పష్టంచేశారు. కాని ఆ లక్ష్యాన్ని చేరుకోడానికి అనుసరించవలసిన మార్గాల ఆలోచనలో కొత్త కొత్తదనం కనబడుతుంది. మూడున్నర ఏళ్ళ తర్వాత అమలు జరుగుతున్నది ఏడవ ప్రణాళిక; నిర్మాణాత్మకంగా ఆలోచిస్తూ వాస్తవిక దృక్పథంతో. అభివృద్ధి చెందిన దేశాలతో సమానస్థాయికి ఇకపై ఒకటవ శతాబ్దంలో అడుగు పెట్టాలని ఉవ్విళ్ళూరుతున్న యువప్రధాని నాయకత్వంలో కార్యరూపం దాలుస్తున్న ప్రణాళిక ఇది. అందువల్ల కొంతవరకు పాతమంచి కొత్త మార్గాన్ని పట్టడం సహజం. రాజీవ్ కొత్తదారి నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తగ్గించగలిగితే సార్థకంగానే వుంటుంది.

పంచవర్ష ప్రణాళికలవల్ల జరిగిన అభివృద్ధి అంత ఇంత కాదు; 1950 నాటి దేశాన్ని ఈనాటితో పోల్చుకుంటే మనకెన్నో మనం నమ్మలేనంత మార్పు గోచరమవుతుంది. కాని ప్రణాళిక నిధులన్నీ సద్వినియోగమై, అనుకున్న పథకాలు సకాలంలో పూర్తి అయివుంటే, అభివృద్ధి విషయంలో అధిక్యతలో వున్న ఏ దేశానికి భారతదేశం తీసిపోయి వుండేదికాదు. దురదృష్టంకొద్దీ దేశాభివృద్ధికి ఉద్దేశించిన నిధులలో చెప్పుకోదగినంతభాగం కొందరు వ్యక్తుల అభివృద్ధికి వినియోగమయ్యాయి. ధనిక-పేద అంతరాలు తగ్గలేదు. పూర్వంకంటే పెరిగాయి అంటే కంఠమునకు తనవనేదాన్నింకెట్టి తెలియకనే తెలుసుకోవలసి వస్తుందేమో!

ఏడవ ప్రణాళిక ఉద్దేశించిన విధంలో ప్రతిపైసా సద్వినియోగం కావాలి; అభివృద్ధి కార్యక్రమాలలో ఆ ఏ పి తి, దోపిడి అరికట్టబడాలి, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా వుండాలి; పెట్టిన దానికి తగిన ఫలితం చేకూరాలనే సంకల్పం కలిగి, రాజీవ్ నాయకత్వంలో అమలు జరగనున్న ఏడవ ప్రణాళికను సంబంధించి ఎవరైనా ఆకాంక్షిస్తారు.

ఇది తెలుగు పంగనామమా?

తెలుగుదేశం ప్రభుత్వం గ్రూప్‌ఫోర్ సర్వీసు పరీక్షలపేరుతో దాదాపు 40 వేల మంది నిరుద్యోగుల దగ్గర ఇరవయ్యేసి రూపాయల లెక్కన 80 లక్షలు గుంజింది. ఇప్పుడు ప్రశ్నపత్రాలు వెల్లడైనాయనే సాకుతో, పరీక్షలు రద్దు చేసినట్లు ప్రకటించింది.

ప్రభుత్వం పొరపాటు, అసమర్థత కారణంగా ప్రశ్నపత్రాలు బయటపడితే అందుకు నిరుద్యోగులు బాధ్యులా? దాదాపు 200 కోట్లకుపైగా అప్పులు కూడగట్టుకున్న ఏ.పి.ఎస్.ఆర్.టి.సి.కి దివ్యపదవ తెలియకపోవచ్చుగాని, నిరుద్యోగులకు 20 రూపాయలంటే చాలా పెద్దమొత్తమే. అన్నగారు అన్ని "తెలుగు" చక్రంవలె, దీన్ని తెలుగు పంగనామంగా ఎంచి, పంగోపిస్తున్నట్లున్నారు.

ప్రభుత్వం, పరీక్షఫీజు వాపసు చేయడమో, లేక ఆ ఫీజులోనే తిరిగి పరీక్ష నిర్వహించడమో చేస్తే అది తెలుగు న్యాయమనిపించుకుంటుంది. లేకుంటే తెలుగు నిరుద్యోగులకు తెలుగు ద్రోహం చేసినట్లవుతుంది.

అల్లూరు　　—పి. గోవిందరాజులు.

గ్రామాధికార్లకు ఉద్యోగాలు

విలేజి ఆఫీసర్ల పోస్టులకు ఉద్యోగాల నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషనుపై ఆంధ్ర, రాయలసీమ గ్రామాధికార్ల సంఘాలు హైకోర్టులో సవాలుచేశాయి. ఈ రెండు రిట్‌పిటిషన్‌లను జస్టిస్ జయచంద్రారెడ్డిగారు విచారించారు. అర్హతకల్గిన గ్రామాధికారులందరూ నవంబరు 25 తేదీలోపల జిల్లాకలెక్టర్లకు దరఖాస్తులు దాఖలుచేయాలని, 36 సంవత్సరముల వయసుమీరినవారుకూడా 'హైకోర్టు ఉత్తర్వుల మేరకు' అని రాసి, దరఖాస్తు చేసుకోవచ్చునని, ఈ రిట్‌పిటిషనులు డిసెంబరు 16 తేదీ దీనిలో తేలేంత ముందు తుదినిర్ణయం రావలసిఉందని న్యాయమూర్తి తీర్పుచెప్పారు. అందువల్ల అర్హతకల్గిన మాజీ గ్రామాధికారులందరూ తప్పక దరఖాస్తులు పెట్టుకోవాలని కోరుతున్నాము.

—పి. దశరథరామిరెడ్డి
అధ్యక్షుడు
ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం
నెల్లూరు

నార్తురాజుపాళెం తపాల అవాంతర

నార్తురాజుపాళెం తపాలాఫీసు సక్రమంగా పనిచేయడంలేదు. పత్రికలు,

జనవాణి

జాబులేకాక పార్శెళ్ళు, మనియార్డరులుకూడా సక్రమంగా చేరడంలేదు. అపర్కకానలికి ఒక ఎం. ఓ. చేస్తే, తిరుగు రశీదు రానేలేదు.

ఈ అవాంతర విషయం అధికార్లకు చెప్పినా, చెవిటివాని ముందు శంఖం ఊదినట్లే వుంది. ఉన్నతాధికారులైనా జోక్యం చేసుకొని, పరిష్కరించడం అవసరం.

—కె. వి. నాగేశ్వరరావు
నార్తురాజుపాళెం

నేలటూరు, ఈనమూరుకు ఆర్. టి. సి. బస్సు

నెల్లూరుకు సమీపంగా వుండే, ఈ రూటులో బస్సుప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తుంది. ఎప్పుడూ కిటకిటలాడుతూ కిక్కిరిసి వుంటాయి బస్సులు. వుండే బస్సులు మూడంటే మూడు! అవి కూడా సకాలంలో రావు. ఎప్పుడు ఎక్కడ ఎందుకు ఆగిపోతాయో ఆ భగవంతుడికైనా తెలియదు. విద్యార్థులు పడే పాట్లు, ప్రతి దినము తిరగాలి, కాని తిరగక్కర్లేదు. సాయంత్రం వెనక్కు వస్తుంటారు.

పైగా ప్రైవేటు బస్సులవారి దౌర్జన్యం; అధికారులు దయతలచి నెల్లూరునుండి ఈ రూటు, పరిసరప్రాంతాలకు సౌకర్యంగా నేలటూరుకు ఒక ఆర్ టి సి బస్సు వేస్తే ఎంతో ఉపయోగం.

—పి.హెచ్. సుందరరాజా
కమ్మరపాళెం

50 ఏళ్ల క్రితం ఈవారం

జమీన్ రైతు
15-11-1935

ప్రెస్ అక్రమ శిక్షలు

మా తీరు సంబంధించిన తత్వరాలు సంధిపెట్టినందుకు ప్రెస్ ఎమర్జెన్సీ అక్రమ పంచి జగన్నాథం, రావి ఆదిశేషయ్యగార్లపై తెలిదివరేమరా ఊరోజు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ వారిచే 20 6 నెలల శిక్ష విధించబడెను.

నెల్లూరుకు తలవంపులు

నెల్లూరు మున్సిపలిటీ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం హోటల్లో పిల్లు చల్లించేవి. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బాబు రాజేంద్రప్రసాద్‌గారు 10 తేదీ నెల్లూరు విచ్చేసినప్పుడు, ఆ రోజు సత్యాగ్రహులు కిల్లి తల్లతం మోగించారు. మున్సిపల్ కౌన్సిలర్లు ఉదయం యువప్రజలకు కిల్లీ చల్లి ఒడ్డాయి అవమానం (హిః సత్యానమని అర్థం. -నం) పనే సమర్పించుకుంటే మావారు. మా మాటగా చేసేపని మానెయ్యటం అక్రమం. ఇంతకూ నెల్లూరులో అతిగేరాకు లేకపోవడ మేగా ఈ మునిసిపల్ అత్యాచారాలకు కారణం.

నెల్లూరులో ఎలక్ట్రిక్ దీపాల అవస్థ

ఎలక్ట్రిక్ దీపాలు రాకముందుండేవి గ్యాస్‌లైట్లు. కొన్ని రోజుల్లో నెల్లూరివాసులు, ఇప్పుడు ఎలక్ట్రిక్ దీపాలు సాయంత్రం మొదలు 12 గంటలపైన ఉండటంలేదు. ఎంది కొంగ కొత్త అభిప్రాయాలు, ఎలక్ట్రిక్కు దీపాలవలని లాభం ఇదీ.

'సమాధిరాయి చేసింది సర్పంచే'!

పొదలకూరు సమితిలోని మాము డూరు సమాధిరాయి, పునాదిరాయి వార్త గతవారం చదివారు. అది కొన్ని వివాదా స్పదమైంది సర్పంచ్ శ్రీ లక్కా సిద్ధి రెడ్డి పేర రాసిన వార్తను ఖండిస్తూ ఆ గ్రామస్తుల కొందరు స్వయంగావచ్చి వివరించారు. అంతేగాక, ఆ దురాక్రమణ ప్రత్యేక సాక్షి అని పేర్కొనబడిన డాక్టరు బి. మందలరామరెడ్డిగారు కూడా అసలు సంగతి వివరిస్తూ వ్రాశారు.

రెండురాళ్ళు ఇప్పటికీ వున్నమాట నిజమే; అందులో ఒకటి సమాధిరాయి అయింది. మరొకటి పునాదిరాయి అయిన మాటకూడా వాస్తవమే, కానీ అది సమాధి రాయి కావడానికి కారణం సకాలంలో పంచాయతీగాని, ప్రజలుగాని తమవంతు వి: గా కర్తవ్యంనిర్వర్తించకపోవడంవల్ల నిధులు మురిగిపోయి, అది సమాధిరాయి కావలసి వచ్చిందని. దానికి కారకుడు సర్పంచేనని గ్రామస్తులంటారు. ఆ సర్పంచే మొన్న జరిగిన కమ్యూనిటీ హాలు శంకుస్థాపన విషయం కనుక తెలియకని సర్పంచ్ అనడం అన్యాయమని, అయన ఆ సభావేదిక నలంకరించి పూలమాలకూడా వేయించుకున్నాడని వారు చెప్తారు. మహిళామండలి భవనానికి ఇవ్వదలచిన నిధులు మురిగిపోయాకనే, దాన్ని కమ్యూనిటీ హాలు పైనకట్టుకో వచ్చునని వారు చెప్తున్నారు.

గ్రామస్తులు సర్పంచ్‌గారి గ్రామ పెద్దరికాన్ని సంబంధించి ఒకరిద్దరి పార్శ్వాన్ని కూడా వివరించారు. కమ్యూనిటీహాలు నిర్మాణం పంచాయతీ చేయలేదని, ఎవరికైనా కాంట్రాక్టు ఇచ్చుకోవడం వింతని అనడమే వ్రాయడం, మళ్ళీ ఎందువల్ల బుద్ధిమారిందో ఏమో కాం ట్రాక్టు ఇచ్చేదానికి మాపంచాయతీపట్ల ఆసక్తి లేదు; కాంట్రాక్టు ఆ పని పంచాయతీకే అప్పజెప్పిందిగా సర్పంచ్ అక్కడితో ఆశ్చర్యపోతున్నారు. సర్పంచ్‌గారి ఈ రెండురాళ్ళ నడకను సమితి అధికారులు కాంట్రాక్టర్లు సంపాదించి బయటపెట్టారు. కమ్యూనిటీహాలు ఎస్టిమేషన్ సంబంధిత ఆయుధ మేరూపాయలు.

గ్రామస్తులు మరోవిషయాన్ని కూడా వెల్లడిస్తున్నారు. సర్పంచ్ పంచాయతీ నిధుల దుర్వినియోగానికి సహకరిస్తూ చేయడంతో, కొత్త స్థలాల్లో కావడపాగకున్నా నని వారంటూరు.

ఇక నాన్న నిర్ణయం డాక్టర్ మందల రామరెడ్డిగారి వివరణ సారాంశం ఇది- 1982 లో మంజూరైన మహిళామండలి భవనం గ్రామస్తుల వివాదం చెల్లింపు వల్ల 1983 లో రద్దయింది. ఆ స్థలంలో గ్రామస్తులందరూ కమ్యూనిటీ హాలుకట్టుటకు నిర్ణయించి, శంకుస్థాపన జరిపించారు. పైరెండు కార్యక్రమాలు పంచాయతీసమితి, గ్రామస్తులు కలిసి

-కొనన 4వ పేజీలో

❖ జిల్లావార్తలు ❖



నెల్లూరు సంగతులు

వెనుకబడిన తరగతులు

జిల్లాకాంగ్రెస్ వెనుకబడినవర్గాల విభాగపు సమావేశం 10 తేదీ జి. కాం. కార్యాలయంలో శ్రీ కె. వి. సర్వారెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ విభాగానికి దావరి వీరయ్య అధ్యక్షులుగా; గంపల రామమున్నయ్య, వెంగయ్య ఉపాధ్యక్షులుగా; కొన్నం గద్ద రామమోహనరావు ప్రధాన కార్యదర్శిగా; ఎస్ కె. మస్తాన్, మేకల చిన్నయ్య కార్యదర్శులుగా; చేవూరు సుందరయ్య కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు ఇది ఒకటిన్న జి. కాం. కార్యవర్గ సమావేశమందత్వమైంది.

తీర్మానాలు ఒకటి రెండూ కాదు; రకరకాల మొదలుకొని ఎలాంటివి ఎడి బరు హక్కుల కలవని వరకు వున్నాయి; వెనుకబడిన తరగతులవారి సమస్యలనే కాదు సమావేశం ఏ సమస్యనూ పక్కన పెట్టలేదు.

జి, రామకృష్ణయ్య, నంగళ కృష్ణయ్య, నవనారావు. బి ఎల్. బి. యువజన అధ్యక్షుడు రాఘయ్య, వి. వీరయ్య ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి రామమోహనంగారు అందరికి వందనాలు చెప్పారు.

'లైన్స్' క్యాంపు

నెల్లూరు లైన్స్‌క్లబ్ 8 తేదీ రాకారో టరీ "న్యూరాలజీ" శిబిరం నిర్వహించింది; మద్రాసు స్టాన్లీ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ వేలమురుగేంద్రన్, డాక్టర్ ఉదయకుమార్ గారలు నరాల రోగులను పరీక్షించి మందులు సూచించారు. తగిన సంప్రదించారు. కవితా నర్సింగ్‌హోంలో లైన్స్ డాక్టర్ వి. ఆర్. రెడ్డి 26మందికి ఇ. ఇ. జి. పరీక్షలు చేశారు, ఈ వైద్య శిబిరానికి జిల్లాలో మూలప్రాంతాల నుండి కూడా రోగులు వచ్చారు.

డాక్టర్ వేలమురుగేంద్రన్ ఆరోజు మధ్యాహ్నం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశంలో ప్రసంగించారు.

కాలనీల సభ

జిల్లాలోని అరిజన కాలనీల సమావేశం 22 తేదీ నెల్లూరులో శ్రీ పొట్లూరు రామమూర్తి అధ్యక్షతన జరిగింది. తమ అభివృద్ధి కారకులైన కీర్తిశేషులు వెన్నెలకంటి రాఘవయ్యగారి చిత్రపటానికి భక్తిపూర్వకంగా పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

లాండ్ కాంట్రైజేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. లక్ష్మీనారాయణ; జిల్లాగిరిజన కాన్ఫెడరేషన్ సొసైటీ సెక్రటరీ శ్రీ పేకల్ల మల్లురామయ్య. హెచ్ వానకవయ్య. అల్లూరు సర్పంచ్ పి.హెచ్. మల్లయ్య ప్రభృతులు ప్రసంగిస్తూ, ప్రత్యేక రేయాతికలకు అభివృద్ధికి దావలసిందిగా గిరిజనులకు ప్రోత్సహించారు.

రోటరీ హిప్నాటిజం

నెల్లూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 4 తేదీ డాక్టర్ ఎ ఎస్. రెడ్డిగారు హిప్నాటిజంను గూర్చి ప్రదర్శనాయుక్తమైన ప్రసంగంచేశారు.

ప్రెసిడెంటు శ్రీ ఆర్. మల్లారామ రెడ్డి. కార్యదర్శి శ్రీ ఎ. వేణుగోపాల రావు తరచు విజ్ఞానదాయకమైన ప్రసంగాలను ఏర్పాటుచేస్తున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

జనార్దనరెడ్డి

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి 18 తేదీ ఉదయం నుండి సూళ్ళూరుపేట, తడ, నాయుడుపేట, వాకాడు, గూడూరు మొదలగు ప్రాంతాలలో 4 గంటలకు నెల్లూరు చేరుతారు. నెల్లూరులో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం; సూళ్ళూరుపేట నెల్లూరు మధ్య అతివృష్టి నష్టం పరిశీలన; మండల కాంగ్రెస్ కమిటీల ఎన్నికలు.... ఇదీ ఆయన కార్యక్రమాలు.

యానాదిరెడ్డి ఆలోచన

ఇటీవలే నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అడ్హాక్ కమిటీ కార్యదర్శిగా మొన్న జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు వ్యతిరేకంగా, దిగుబడి అభ్యర్థికి మద్దతునిచ్చిన శ్రీ వంటేరు వేణుగోపాలరెడ్డి యానాదికి అసలు కాంగ్రెస్‌కు రాజీనామా చేయాలని కావలసివస్తుందని శ్రీ ఆలూరి యానాదిరెడ్డి ఆలోచిస్తున్నారని ఒక వార్త.

యానాదిరెడ్డి అటువంటి పనులు చేయకుండా వుండాలి; కాంగ్రెస్ పార్టీకోసం వెంగళరావు వెంటనే సమావేశం పెట్టాలని మా కోర్కె.

"నాకు తెలియదు"

జి. కాం. అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి 1 తేదీ అక్కడకు వచ్చేది తెలియదు; తాను చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోయి వుండినానని చెప్పారు. మరి ఎవరు ఆ గొడవ చేశారో తెలియదన్నారు. ఆ విధంగా ఆరోపణలు అసత్యాలన్నారు.

పెద్దాసుపత్రిలో మందుల గోల్మాల్

నెల్లూరు పెద్దాసుపత్రిలో మునుపటి సూపరింటెండెంట్ డాక్టర్ రమణారావు హయాంలో పెద్ద మొత్తంలో గోల్మాల్ జరిగిందట. అంతగా అవసరం లేని ఎక్స్‌పైర్ గడువు సమీపించిన పెద్దమొత్తంలో స్టాకు తెప్పించి పెట్టారట. వీటి విలువ ఆరేడు లక్షల రూపాయలు వుండొచ్చు. ఈ విషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్తలు పడుతున్నారు.

దీని ఫలితంగా, ప్రాణరక్షణకు అవసరమైన టెట్రాసైక్లిన్, పెన్సిలిన్, క్లోరామైసిన్, ప్యారాసిటమాల్ తదితర మందులు ఆసుపత్రిలో కరువైనాయని, వాటిని కొనడానికి ఇవ్వడం నిధులు లేవని తెలుస్తోంది. కొన్ని మందులు దబ్బు పెట్టినా దొరకడంలేదట.

డాక్టర్ల కొరత, రోగుల ఇబ్బంది తీరడానికి ప్రభుత్వం తక్షణమే అవసరమైన నిధులు మంజూరు చేసి ఇవ్వాల్సిన అవసరం ఉంది.

చెడిన పాలు- మురికి ప్యాకెట్లు

నెల్లూరు డైరీ సరఫరా చేసే పాలు ప్యాకెట్లు విరిగిపోతున్నాయి. మొన్న రోజు ఒక్కమొత్తం చెడిన పాలు అమ్మారట, గగ్గోలుగా వుంది.

అసలే ప్యాకెట్లు శుభ్రంగా వుండడం లేదు. మురికి కొడుతుంటాయి. పైగా రోజూ ప్యాకెట్లు వస్తాయి. ఒకరోజు కాస్త ఎక్కువ పాలు ఒకరోజు తక్కువ ప్యాకెట్లు.

నెల్లూరు డైరీ అధ్వాన్నంగా వుంది; అధ్యక్షులు పైపైలా వుంది.

పెద్దచోరీలు

6 తేదీ రాత్రి ఒకేరాత్రి వచ్చిన దొంగలు రామ్మూర్తినగర్‌లో వున్న శ్రీ వల్లం పాండురంగారావు ఇంట్లోకి ప్రవేశించి బంగారం, వెండి వగైరా ఎత్తుకుపోయారు.

అల్లాగే దర్గామిట్ట వనవ్వత్తినగర్‌లోని శ్రీ బంగులూరి వెంకటకృష్ణారెడ్డి ఇంట్లో 10 తేదీ రాత్రి ఒక బంగారు గొలుసు, మూడు వేల నగదు దొంగిలించబడినాయి.

పెద్దచోరీలు ఎక్కువౌతున్నాయి. ఏదైనా చర్యలు తీసుకుంటారా? పోలీసు అధికారులు ఏమైనా కోరుకుంటారా?

మరణం

రాపూరుకు చెందిన శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి సోదరుడు మాగుంట రామకృష్ణారెడ్డిగారు (78) 7 తేదీ కాలధర్మం చెందారు. వారికి ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు వున్నారు.

వారి కుటుంబానికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్టపైన	11 అ.
సంగం	— మట్టం

-కావలి 40 పేజీలో

జిల్లాలో అతివృష్టి

వెంట్రుకవాసిలో ప్రమాదం తప్పింది!

మద్రాసును ముంచెత్తిన వర్షం దెబ్బ నెల్లూరు జిల్లాలో కూడా తన ప్రతాపం ప్రదర్శించింది. నాలుగురోజులపాటు సూర్యుడు దర్శనమివ్వలేదు. ఒకటే ముసురు; పగలుకూడా మసకచీకట్లు క్రమ్మాయి; వాననిలువలేదు; 12 తేదీ రాత్రియితే ఆకాశానికి చిల్లు పడ్డాయా అన్నట్లుండింది.

గూడూరు, సూళ్ళూరుపేట, నాయుడుపేట తాలూకాలలో అది నావకాశం- కుండపోతగా వీళ్ల కుమ్మరించినట్లైంది. దీనిఫలితంగా ఆప్రాంతంలో వలుచెరువులకు గండ్లుపడ్డాయి; స్వర్ణముఖి, పాములకాల్వ, మామిడికాల్వ, పొంగిప్రవహించాయి. స్వర్ణముఖి, తిన్నెలపూడిదగ్గర 800 మీటర్ల పొడవున గండిపడింది. ఫలితంగా గూడూరు, దుగరాజపట్నం రోడ్డు కొట్టుకుపోయింది. పంటకాల్వ గట్లు తెగి, విశ్వనాథ గ్రామ అగ్రహారంలో 30 ఇళ్ళు మునిగిపోయింది.

జాయింట్ కలెక్టరు శ్రీ దయాకర్ హెలికాప్టర్ నుండి నాయుడుపేట వరకు 6 కి.మీటర్ల రైలుకట్టపై నడిచి వెళ్ళి సహాయకార్యక్రమాలు చేపట్టారు.

ఈ వానలో రాత్రివున్నట్లు అధికారికంగా ప్రకటించలేదుగాని, తడ మండలానికి చెందిన గ్రామాలు రక్షించాలి, సూళ్ళూరుపేట సమీపంలో మంగానెల్లూరులో ఒక కొట్టుకు ఎక్కిన పరిరోయినట్లు తెలిసింది.

మామిడికాల్వ, కాలంగినదులు రైలు

-కావలి 40 పేజీలో

జిల్లా వార్తలు

(4వ పేజీ తరువాత)

ఏర్పాటు చేసినారు. ఒక అహూతుడుగా మాత్రమే నేను పాల్గొన్నాను. గ్రామస్తులు ఈ విషయంలో ఎటువంటి అనే [illegible] చేయలేదు. కాని కలెక్టరుగారితో సంప్రదించి పామర్తివారి సహాయంగా కమ్యూనిటీ హాలు పైన మహిళా మండలి భవనం నిర్మించడం బాగుంటుందని నేను సూచించడం, మాత్రప్రాయంగా అది అంగీకరించడం జరిగింది. పర్వతం [illegible] రెడ్డిగారు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరై మంత్రిగారి చరవనే [illegible] జరిపించారు. అందువల్ల ఆయన హాజరు కాలేదనడం [illegible]

శ్రీ రామస్వామి విషయం: గ్రామస్తులందరూ, [illegible] వివరణ [illegible] విస్తున్నారు కాబట్టి [illegible] అవస్థాకం లేదు.

చివరగా మా గ్రామ [illegible] కలిగి [illegible] — పవపేటలో [illegible] వెలువరించిన వార్త అబద్ధం. ఆయన ను తెలుసునా అని కాని ఆయన నుండి ఎటువంటి ఉత్తరం లేదు!

విడవలూరు హత్య

విడవలూరులో గ్రామకక్షలు [illegible] మించి రాగావకన్నారు. [illegible] రామరెడ్డి, పాకం సుబ్బారామిరెడ్డి వర్గాల మధ్య గ్రామంలో కాలాకాలంనుండి స్పర్థలున్నాయి. అవి రాజకీయ, [illegible] కాని హత్యలవరకు దారితీశాయి. నెం క్రితం సుబ్బారామిరెడ్డిని కొట్టడానికి [illegible] కాని విఫలమైనట్లుంది. దానికి ప్రతీకారంగా 9 తేది ఉదయం సుబ్బారామిరెడ్డి వర్గీయులు 14 మంది [illegible] రెడ్డి వర్గానికి చెందిన [illegible] రాజశేఖర్ (30) అనే యువకుని పొడిచి చంపారని గ్రామస్థులు [illegible] జరిగిందీ హత్య.

సోమరాజుపల్లె కొర్కె

ఇందుకూరుపేట తాలూకా సోమరాజుపల్లెలో ఇటీవల గ్రామకక్షల మూలంగా మైలంపాటి చిన చెంచయ్య (45) అనే హరిజనుడు హత్యకు గురైనాడు. అతని పెద్దకొడుకు [illegible] ఆ ఉద్యోగం న్యాయంగా ఇవ్వాలని, కాని అధికారులు ఇవ్వడంలేదని, కలెక్టర్ జోక్యం చేసుకొని ఇప్పించాలని అతని కుమారుడు కోరుతున్నారు.

పడుగుపాడు

ఐ. ఎస్. ఐ. ఆస్పత్రి

కోవూరు సమీపంలోని పడుగుపాడులో 1 తేది ఒక ఐ. ఎస్. ఐ ఆస్పత్రి ప్రారంభించారు. రాష్ట్ర ఇన్సూరెన్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ వి. మాధవరావు [illegible] ప్రారంభోత్సవం చేశారు. ఎం.ఎల్.ఏ శ్రీ [illegible] రెడ్డి అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్ మాట్లాడారు. డాక్టర్ ఎ. వర్మ వందన సమర్పణ చేశారు.

కావలి ఆర్. డి. ఒ.

ఆఫీసు జప్తు

పది సంవత్సరాల క్రితం కావలి రెవిన్యూ అధికారులు రైతులపై [illegible] విరుచుకుపడ్డారు. వారు చెల్లించాల్సిన పాటికి [illegible] చెల్లించారు. ఈ దౌర్జన్యానికి బలియైన కావలి రెవిన్యూ అధికారులకు, [illegible] కోర్టు [illegible] ఇచ్చింది.

ఇసుకపూడికి చెందిన శ్రీ ఏటూరి సుబ్బారెడ్డి అనే రైతు పొలాన్ని 1983 లో అధికారులు [illegible] కాని నష్టపరిహారం రు. 16387 లు మాత్రం ఇవ్వలేదు. ఆ రైతు కోర్టుకు వెళ్ళాడు. న్యాయమూర్తి ఆర్. డి. ఒ. ఆఫీసు జప్తుకు ఆదేశించారు. 7 తేది కోర్టు అమీనా ఆర్. డి. ఓ. [illegible] ఫర్నిచర్ అంతా జప్తు చేసి, తర్వాత [illegible] పై వారికే అప్పగించారు. ఇప్పటికైనా రైతుకివ్వాల్సినదబ్బు ఇస్తారో, ఇవ్వరో!

అతివృష్టి

(4వ పేజీ తరువాత)

కట్టపై ప్రవహించడంతో [illegible] పోయాయి; తర్వాత రేవిగుంటమీదుగా [illegible] 13, 14 తేదులలో మద్రాసుకు రోడ్డు ప్రాతసమ్మతం కూడా లేదు.

మొత్తంమీద దాదాపు 16 చెరువులకు గండ్లుపడ్డాయి. అవి ఐ.పి. [illegible] చెరువులు: అరవ పెరిమిడి, పూడేరు, వంటివారి, ఓడిలి రాజుపాలెం, ఉలిచి, తిరాగు ఆ. ఏ. మాల [illegible]

9 నుండి 14 తేది వరకు జిల్లాలో వారిగా [illegible] వర్షపాతం ఇది—

నెల్లూరు	268.0	మి. మీ
కోవూరు	336.0	,,
గూడూరు	368.0	,,
నాయుడుపేట	280.0	,,
సూళ్ళూరుపేట	376.0	,,
ఆత్మకూరు	199.0	,,
వెంకటగిరి	355.0	,,
రాపూరు	222.0	,,
కావలి	212.0	,,
ఉదయగిరి	14.0	,,

ఈ వానలవల్ల జిల్లాలో దాదాపోల్ల [illegible] కోసివేత్లే, అన్నిచెరువులూ నిండాయి. [illegible] అదృష్టమే కాగులుదవని కాని, [illegible] ఏర్పడిన అల్పపీడనం మన వైపు వస్తుంటే పరాక్రమం [illegible] అవకాశం ఉంది [illegible] రేపు [illegible] అప్పటికి దక్షిణాది జిల్లాలలో వందలాది ఎకరాలు ముంపుకు గురైనాయి. వాటి నష్టం యింకా తెలియదు.

(మొదటిపేజీ తరువాత)

కలిగిస్తూంది. పత్రికలు, ప్రతిపక్షాలు కూడా ఆయనకు దూరమవుతున్నాయి.

పార్టీలో అల్లుళ్ళు [illegible] అంతా పెద్ద [illegible] వెంకటేశ్వరరావు చంద్రబాబుపై బహిరంగంగానే యుద్ధం ప్రకటించారు; పత్రికా ప్రకటనకూడా చేశారు. [illegible] కాలికి అన్న చేసిన యాత్రలన్నీ విఫలమైనాయి.

పార్టీలో ప్రభుత్వంలో నెలకొన్న ఈ కల్లోల వాతావరణాన్ని గాంధించి చేయడానికి; ప్రజాసమస్యలు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రూపొందించిన [illegible] ఆయన దృష్టికి రాలా, పార్టీ ఎన్నికల, [illegible] వేతనాల, వంటవాటిపై కేంద్రీకరించబడింది.

పరిస్థితి ఇదే రీతిగా ఇలాగే కొనసాగితే రాష్ట్రం ఏమౌతుందో, ఎంతటి విపరీత పరిణామాలకు దారితీయనుందో అని పరిశీలకులు ఆందోళన చెందుతున్నారు.

(4వ పేజీ తరువాత)

కలిగిరి రిజర్వాయరు	19.26 అ.
పర్వేపల్లి ,,	9.4 అ.
నెల్లూరు చెరువు	15.6 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(9672)	1800.00
,,	(9674)	1850.00
2608		1550.00
ఐ. ఆర్. 20		1600.00
ఐ. ఆర్. 50		1400.00

విశ్వమానవ ప్రేమికుడు కవికోకిల రామరెడ్డి

కవికోకిల దువ్వూరి రామిరెడ్డి 90వ జయంతి, 9 తేదీ సాయంత్రం జరిగింది. కొత్తగా ఏర్పడిన 'దువ్వూరి రామిరెడ్డి విజ్ఞానసమితి' ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖాధిపతి డాక్టర్ కొలకలూరి ఇనాక్, రామిరెడ్డి సాహిత్య తత్వమును గురించి ప్రసంగించి, విజ్ఞానసమితి నుండి, వెయ్యి రూపాయల పురస్కారం స్వీకరించారు.

శ్రీ ఇనాక్, రామిరెడ్డిగారిని మహాకవే కాక, మహామనిషిగా కూడా అభివర్ణించారు. విశ్వమానవప్రేమను పెంపొందిన్న కవి రామిరెడ్డి. విశ్వజనీన భావన ఆయన కవనంలో కన్పిస్తుంది. తన చుట్టూవున్న జనలోకం, వసుంధరలోని పరిస్థితులను ప్రతిబింబింపచేస్తూ కావ్యాలు రచించారు. ఆయన మేధావి. ఆలోచనాపరుడేకాక, తాత్వికుడుకూడా. అన్నారు ఇనాక్;

రామిరెడ్డి తాత్విక దృక్పథానికి 'పరిశ [illegible]' ఒక నిదర్శనం. [illegible] ఆయన స్త్రీత్వాన్ని గొప్పగా [illegible] పద్మనాభం [illegible] లో మహా [illegible]. 'నవమారి'లో ఇది [illegible] గా దర్శనమిస్తుంది అని ప్రశంసించారు శ్రీ ఇనాక్.

మా సాహిత్య విలేఖరి

రామిరెడ్డిగారి సాహిత్యం అజరామరమైన సాహితీ సంపద అని. 'నలజారి పీయూష' వంటి కవనంలో నిర్మాణ మాధుర్యం [illegible] అంటూ, రామిరెడ్డిగారు వాటికాంలో కూడా ప్రయోగించి అన్నారు కవికోకిల కవన [illegible] శ్రీ ఇనాక్ [illegible] ంగా వర్ణించి, రిక్షావాలాను ప్రస్తావించడంలో, [illegible] చేయడంలో,

అనుకరించడంలో కవికోకిల ప్రత్యేకత అద్వితీయం అనవచ్చును అన్నారాయన.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి రామిరెడ్డిని విజ్ఞానఖని సాహితీ అభివర్ణించారు. రామిరెడ్డిగారు వ్యక్తిగతంగా [illegible] తన [illegible] జయించారని ఒక విజ్ఞానవేత్తను వర్ణించాలని ఆదర్శప్రాయులని చెప్పారు.

స్వయంకృషిలో పెక్కు భాషలు నేర్చి, గ్రామీణ జీవితాన్ని, గ్రామీణులను కవితావస్తువుగా స్వీకరించి అద్వితీయ శైలిలో కవనం ఒక ప్రత్యేక వ్యక్తిత్వం నిలబెట్టుకున్నారని గోపాలరెడ్డిగారు వర్ణించారు.

శ్రీ వి. వి. రెడ్డి కవికోకిలతో తమకు గల సంబంధాన్ని ప్రస్తావిస్తూ ప్రసంగించారు. కొంత కాలం విజ్ఞానసమితి అధ్యక్షులుగా వ్యవహరించిన శ్రీ ఏ. వి. కమలారెడ్డి స్వాగతించారు. దువ్వూరు గోపాలరెడ్డి మరణానంతరం నిర్వహించని రామిరెడ్డి జయంతులను విజ్ఞానసమితి ద్వారా పునః ప్రారంభించినట్లు [illegible] నెల్లూరులో ఏ సాహిత్య సంస్థ ఇవ్వలేని హెచ్చు పారితోషికం విజ్ఞానసమితి ఏటా ఇస్తుంది;

నరసింహారెడ్డి [illegible] కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకరెడ్డి వందనాలు చెల్లించారు.

రామిరెడ్డి జయంతి సభా కార్యక్రమాన్ని కవికోకిల విజ్ఞానసమితి కార్యదర్శి వి.వి. కమలారెడ్డి [illegible] శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య ఇనాక్ – చిత్రంలో నిలబడినవారు వి. వి. రెడ్డి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి కూర్చొన్నవారు [illegible] ప్రస్తుత సమితి కార్యదర్శి అగస్త్యరెడ్డి వెంకరెడ్డి.

శివారెడ్డి పద్యాలు

జమీన్‌రైతుతో
జయమంత

శర్మ! జయమంత, నేటి
అల్లాడిపోతున్న వారికి అర్థంగాని
వెల్లువిరిసిన చీకటి
నుల్లెరోయాన చెప్పు సుత్తుకొత్తుమా!
కంటకం తెలిసె కంగారు పడుకుండు
ఏలకొత్తుకొని ఆడపిల్ల

కావిరంగు కాక్యగుంతెలకసంచిరెడ్డి
శర్మమార్కు లోడ్డి పెళుతోడ్డి!

చోరీలు

ఏకమున్న లెక్కలేనన్ని చోరీలు
నరకలెయ్యి ఎన్నో పవితనాలు
"పెవరుపైంతు కవిత పేరేమి
చొక్కావుంది
అక్కడుండుగునెల్లో ఇకకవిక!"

కదిలే కవితనై - నవితనై!

-తిరుమూరు సుధాకర్ రెడ్డి

ఎందుకు జీవితంలో తెలిసిన
మీరెంత అదృష్టవంతుల!
ఎందుకు మబ్బుల్లో తెలిసిన
అజ్ఞాత పీడితులాగే!
వేదమంత్రం -
రెండుకోవర్ని కంఠంలోనే
ఎంతగడుతున్నా జీవితాన్ని!!
నా పొలాల్లో శివచక్రవర్తిని
మా సాంఘిక 'మహోన్నతి'ని
ఉండబోయాడి కాలం మిగిలింది!
అందుల్లో భావ ప్రవంచన్ని
పంచిపెట్టాలని లేదు!
కందుకున్నంతా కవిత్వం కన్న!!
ఒకర్నుండు.
ఎంతకపాలాన్ని పండించాలని
నే వెగటించినపాటి.
ఏ ఫ్యాక్టరీ గొట్టంలోనో ఇరుక్కొంటి
ఆహా అద్భుతం.
మండే గుండెలపై
నే వ్రాసిన మహత్తర కావ్యాన్ని
కపాయిగుంటలో
కమ్మగా ఆస్వాదిస్తున్నాను!
అందుకే.
కాలంమారిన జనంలో కలిసిపోతున్నా!
కదిలే కవితనై.
కదిలించే నవితనై!

నెల్లూరు జ్ఞాపకాలు

(2వ పేజీ కొరవ)

వాల ఒకరు. ఆయన వాక్య పక్షిన ... పార్టీలో నే ఉండిపోయింది. ... శ్రీ వి. అనంతరామయ్య ... నెల్లూరు ... [illegible]

అంతే జనం మరచిపోయ్యారు. ... [illegible]

తిక్కనాడాహిత్య ... పేరట ప్రపంచంలోనే ఎక్కడలేదు. ... [illegible]

... [illegible] ... గారి మహాత్మ్యంతో ... కాంగ్రెస్ వర్కు గ్రహంపై

... [illegible] ... కాంగ్రెస్ ... [illegible]

పినాకినీ తీరం

(2 వ పేజీ కొరవ)

... [illegible] ... శ్రీనివాసులురెడ్డి ... [illegible]

శ్రీనివాసులురెడ్డి మంత్రిత్వం ... [illegible]

శ్రీనివాసులురెడ్డికి ... [illegible]

... [illegible] ... ఆయన కాంగ్రెస్ వాదిగా వున్నప్పుడు, ... [illegible]

ఈ సందర్భంగా ... తెలుగుదేశం ... [illegible]

మంత్రిగా ... శ్రీనివాసులురెడ్డి ... [illegible]

... శ్రీనివాసులురెడ్డి; తెలుగుదేశం ... [illegible]

అక్కినేని

(8 వ పేజీ కొరవ)

... జనవరి 10 నుండి 24 వరకు జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ... [illegible] ... తీవ్రంగా ఖండించారు.

—

పంచాంగం

అనూరాధ కార్తె

19.11.85 వ తేదీ మంగళవారం పగలు 2.33 గంటలకు అనూరాధ కార్తె ప్రవేశము.

నవంబరు తిథులు

16 శని	చవితి	ప 11.01 గం వ	
		నాగులచవితి	
17 ఆది	పంచమి	ప 9.17 గం వ	
18 సోమ	షష్ఠి	ఉ 8.03 గం వ	
19 మంగళ	సప్తమి	ఉ 7.02 గం వ	
20 బుధ	అష్టమి	ఉ 6.40 గం వ	
21 గురు	నవమి	ఉ 6.33 గం వ	
22 శుక్ర	దశమి	ఉ 7.24 గం వ	

—నిమ్మగడ వేంకటేశ్వరరావు

'నాకంఠంలో ప్రాణముండగా ఈస్థలం ఇవ్వను'

అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాదులో అత్యంత ఆధునికంగా, ఆసియాలోనే అత్యంత సుందరంగా నిర్మించిన అన్నపూర్ణ స్టూడియోస్‌కి ఏడెకరాల స్థలాన్ని అప్పగించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య మద్రాసు సినిమా రంగంలో గొప్ప సంచలనాన్ని కలిగించింది. షూటింగ్‌లు జరుగుతున్న ఏ స్టూడియోకు వెళ్ళినా ఇదే చర్చనీయాంశమైంది.

"చలనచిత్ర కళాకారుడిగావుంటూ పదవిలోకి వచ్చిన ముఖ్యమంత్రి రామారావు పాలనలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి దోహదం చేయవలసిందిపోయి, ఇలాంటి ఇక్కట్లు కల్పించడం - అన్నంపెట్టిన కళామతల్లికే ద్రోహంచేసి, కళంకం తెచ్చినట్లుకాదా!"

"ముఖ్యమంత్రి కుమారుడు రామకృష్ణకు పోటీగా నాగేశ్వరరావు తన కుమారుడు నాగార్జునను చిత్రరంగానికి పరిచయం చేశారన్న దురుద్దేశంతో తీసుకున్న చర్య!"

మా మద్రాసు ప్రతినిధి

"పాత కళాకారులపై కత్తిగట్టడం తప్ప మరేమైనా ఇంకేమైనా వుందా?" అలా పలుగురు పలువిధాలుగా మాట్లాడుకుంటున్నారు....

తెలుగు చలనచిత్ర పరిశ్రమను మద్రాసునుంచి భాగ్యనగర్‌కు తరలించడానికి కృషిచేసినవారిలో ఆద్యులు శ్రీ అక్కినేని. చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో 1976లో శ్రీ జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అక్కినేని స్టూడియో నిర్మించడానికి బంజారా హిల్స్ ప్రాంతంలో ఎకరం అయిదువేలచొప్పున రాష్ట్ర ప్రభుత్వం 22 ఎకరాలను విక్రయిస్తూ, మొదటిదశగా 16 ఎకరాలను కేటాయించింది. అది 1880 అడుగుల ఎత్తైన కొండరాళ్ళ ప్రాంతంలో వుంది. రాళ్ళూరప్పలతో ఎగుడు దిగుడుగావున్న ఆ స్థలాన్ని అక్కినేని తన అభిరుచి మేరకు తీర్చిదిద్ది, నాలుగు ఫ్లోర్లు, కాన్ఫరెన్స్‌హాల్, డైనింగ్‌హాలు, మేకప్ గదులు, నిర్మాణ గదులు వగైరాలు నిర్మించి, ఆసియాలోనే అత్యంత అధునాతనమైన, అతి సుందరమైన సినిమా స్టూడియోగా రూపొందించారు. "ఎవరైనా అక్కడికివెళ్ళి స్టూడియో కట్టుకున్నంతమాత్రాన మిగతావాళ్ళెవరూ వెళ్ళి అక్కడ స్టూడియోలు నిర్మిస్తారా?" అని అప్పట్లోసారి మద్రాసులో ఓ సభలో విమర్శించిన ఎన్. టి. ఆర్. గారే ఆ తర్వాత హైదరాబాదులో స్టూడియో నిర్మించారు.

1976లో అన్నపూర్ణ స్టూడియోలో షూటింగులు జరుగుతున్నాయి. అప్పటికి 22 ఎకరాల విస్తీర్ణంలో ఏడు ఎకరాలను 1977 డిసెంబరులో రెండవ దశగా అప్పగించింది రాష్ట్రప్రభుత్వం. అయితే, మొదటి దశలోని 16 ఎకరాలలో లేని డెవలప్‌మెంట్ చార్జీలను రెండవ దశలోని ఏడు ఎకరాలకుమాత్రం కింద 70 వేల చెల్లించాలని సంవత్సరం క్రితం హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ తెలియజేసింది. మొదటిదశ స్థలంలాగే రెండవదశ స్థలానికికూడా అభివృద్ధి చార్జీల మినహాయింపు వర్తించేలా చేయమని ప్రభుత్వాన్ని అక్కినేని కోరడమే

అక్కినేని ప్రతిజ్ఞ

గాక ముఖ్యమంత్రి ఎన్. టి. ఆర్. ను వ్యక్తిగతంగా కలుసుకొని విన్నవించుకున్నారుకూడా. "తర్వాత చూద్దాం బ్రదర్!" అన్నారట ముఖ్యమంత్రి. ఈలోగా కొన్ని షరతులతోకూడిన అనుమతిని అక్కినేని తీసుకొని, ఆ ఏడు ఎకరాలలో గోడనిర్మించి 'ఫెన్' కూడా కట్టించారు. ఏనాడిన్నతగా పూనుకున్న ప్రభుత్వం హఠాత్తుగా రెండవ విడతగా ఇచ్చిన ఏడుఎకరాలస్థలం సద్వినియోగం చేయనికారణంగా తిరిగి స్వాధీనం చేయవలసిందిగా నోటీసు పంపింది. దానికి సమాధానంగా మొదటి 16 ఎకరాల స్థలానికి, రెండవ ఏడు ఎకరాల స్థలానికి మధ్య రోడ్డు వున్న కారణంగా అక్కడ నీటి అవసరకోసం రెండు బోరింగు బావులు వేసినట్లు, చిత్ర నిర్మాణంకోసమై ఒక శాశ్వతమైన బోర్‌వెల్ వేసినట్లు ప్రభుత్వానికి అక్కినేని తెలిపారు. ఆ ఏడు ఎకరాల స్థలంలో మిగతా నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వామనుమతికోసం నిరీక్షిస్తున్న తరుణంలో నవంబర్ 4న రెవిన్యూ అధికారులు, రెండు లారీల నిండా పోలీసు బలగంతోవచ్చి, ఆ ఏడెకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటూ

'బదరి' పై దాడిచేసి ప్రోగిస్తారా?

మని చెప్తూ, నోటీసేదైనా పైకెక్కడం చేయమన్నారట. అక్రమంగా తీసుకున్న ఈ దుందుడుకు చర్యకు రామ సంకల్పం చేసుకుని అవసరమైతే తనను, స్టూడియో మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన తన కుమారుడు నాగార్జునను అరెస్టు చేసుకోవచ్చునని అక్కినేని చెప్పారు. "నా కంఠంలో ప్రాణముండగా నేను స్థలాన్ని అప్పగించే ప్రసక్తేలేదు." అని స్పష్టం చేశారుకూడా.

ఈ విషయమై తనకున్యాయం కోరుతూ అక్కినేని కోర్టులో పిటిషన్ పెట్టుకున్నారు. దానిమీద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ జయచంద్రారెడ్డి "సినిమా షూటింగ్ నిమిత్తం వేసిన బోర్‌వెల్ వున్న ప్రాంతాన్ని, అక్కడ నీటి వసతికోసం వేసిన రెండు గొట్టపు బావులున్న ప్రాంతాన్ని మినహాయించి, మిగిలిన స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేయాలి. పిటిషనుదారుడు తన పరిధిలోని భూమిలో ఎలాంటి శాశ్వత కట్టడాలు నిర్మించరాదని ఆదేశించారు.

ఇలాగే జాలో సత్యనారాయణ స్టూడియో అధినేతలకు వారి స్టూడియో కోసం ఇచ్చిన మూడు ఎకరాల స్థలం ఎందుకోసమైతే కేటాయించబడిందో, అందుకు సద్వినియోగం కాలేదన్న నెపంతో ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోగలమని ప్రభుత్వం నోటీసు జారీ చేసింది. దీనిని హీరో కృష్ణ తీవ్రంగా నిరసిస్తూ, "ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ పెద్దఎత్తున పురోగమిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి అవరోధాలు కల్పించడం హర్షణీయం కాదు," అంటూ హైదరాబాద్ నగరంలో రాసి

—మిగతా 8 వ పేజీలో

దొంగనోట్లకేసులో సినీనిర్మాత!

20 రూపాయల నోట్లు నకిలీవి ముద్రించినందుకు కోయంబత్తూర్‌లోని 13మందిని నవంబర్ 4న పట్టుకున్నారు. వీరివద్దనుంచి ఆ నోట్లు 20 లక్షలు పట్టుబడ్డాయి. వీరిలో గణేశ్ అనే సినిమా నిర్మాత వున్నాడు. అతడు మూవీస్ పతాకంలో తమిళ లోగడ 'పెరై' అనే చిత్రాన్ని కొంతకాలం నిర్మించాడు. దాన్ని పూర్తిచేయలేక మరొకరికి అమ్మేశాడు. దానినే తెలుగులో "ఇక"గా నిర్మించడం జరిగింది. గణేశ్ పరారీకావడం తీరు దానికి పన్నాగాలువేస్తూ కోయంబత్తూరు వెళ్ళి తనవద్దవున్న నైపుణ్యం తప్పు అరిగాడు. దానికి జయసింగ్ అనే రూపాయల నకిలీనోట్లు ఇచ్చి మార్చుకోమన్నాడు. గణేశ్ అజ్ఞాతవాసంలో వుండగా పట్టుబడిపోయాడు.

ప్రముఖ నటుడు సంజీవ్‌కుమార్ అస్తమయం

పలు హిందీచిత్రాలలో, "ఊర్వశి" తెలుగు చిత్రంలో నటించిన సంజీవ్ కుమార్ గుండెపోటుతో నవంబర్ 6న బొంబాయిలో మరణించారు. ఈయన బ్రహ్మచారి. తనప్రక్కన నటించిన ఎందరో హీరోయిన్లను వివాహం చేసుకోమని అడిగాడు; ఎంతోమంది ఎవ్వరూ చేసుకోడానికి అంగీకరించలేదు. ఒకసారి మద్రాసులో నటి తనూజ ఆయనపై చెయ్యి చేసుకుందికూడా. ఆతర్వాత హేమమాలిని గాఢంగా ప్రేమించాడు. అయితే ఆమెతో వివాహం జరగలేదుకూడా. కాని ఆమెతల్లి జయాచక్రవర్తి అడ్డుపడింది. అప్పట్నుంచీ సంజీవ్‌కుమార్ తీవ్రమైన రక్తపోటుకు గురిఅయ్యాడు. "ఖిలౌనా, కోషిష్ ఆంధి" చిత్రాలలో అద్భుతంగా నటించినందుకు మూడుసార్లు "భరత్" అవార్డులు పొందాడు. మూడుసార్లు గుండెపోటు వచ్చింది. అమెరికావెళ్ళి బైపాస్‌సర్జరీ చేయించుకుని ఇటీవలే బొంబాయికి తిరిగివచ్చాడు. కొంతకాలం క్రితం తల్లి మరణించింది. తమ్ముడు ఏదోకారణంగా ఆత్మహత్య చేసుకున్నాడు. దానితో మరింత కృంగిపోయిన సంజీవ్‌కుమార్‌కు అంతలోనే నూరేళ్లు నిండాయి.

'రామరాజ్యం వచ్చింది'లో ప్రభ

చిత్రనిర్మాణ వ్యయం

నటీనటులు, సాంకేతికనిపుణుల రేట్లు పెంచేశారని సినిమాషూటింగ్స్‌లో కాఫీలు అందించే బాయ్స్‌వరకు అందరూ రేట్లు, జీతాలు పెంచేశారట. వీళ్ళందరికి యూనియన్లు వున్నాయి. అందుకే ప్రతిమాట వినకతప్పదు. ఏడాది క్రితం చిత్రం తీసిన నిర్మాత అదే తారాగణంతో చిత్రంతీసినా ఇప్పుడు రెండు మూడు లక్షల వ్యయం అధికమౌతుంది. వచ్చే సంవత్సరానికి మరింత పెరిగిపోతుంది. అందుకని చిత్రాలు నిర్మించడం మానేస్తారా? చిత్రనిర్మాణం వ్యాపారంకన్నా వ్యసనంగా చూసుకున్నవారు ఖర్చు ఎంతపెరిగినా కొనుగోలుదార్లను నమ్ముకుని చిత్రాలుతీస్తూనేవుంటారు. ఇప్పుడు తెలుగు చిత్రనిర్మాణానికయ్యే వ్యయంతో ఒక హిందీ చిత్రాన్ని తీసెయ్యవచ్చు. అందుకే కొందరు తెలుగునిర్మాతలు హిందీచిత్రాలు తీయడానికి సంకల్పించడం.

—

-ఎ. హరికిషోర్

Edited, Printed & Published by N. Sree Ramamurthy, Printed at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)